**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:34 | volume::1, Issue::34 | ఆదివారం 31 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00

## గాజా ప్రమాదకరమైన యుద్ధ ప్రాంతం



గాజా నగరాన్ని 'ప్రమాదకరమైన యుద్ధ ప్రాంతం'గా ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. మానవతా సాయాన్ని తీసుకెళ్ళే ట్రక్కులను అనుమతించేందుకు గానూ మధ్యాహ్నం పూట కాల్పులకు విరామం ఇవ్వడాన్ని ఇకపై నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఆహారం, ఇతర సహాయం అనుమతించేందుకై ఉదయం 10గంటల నుండి రాత్రి గంటల వరకు గాజా, డేర్ అల్ బాలా%ు%, మౌవసి తదితర ప్రాంతాల్లో ఇజ్రాయిల్ దాడులను నిలిపివేసేది ఈ ప్రాంతాల్లో వేలాదిమంది నిర్వాసితులు తల దాచుకున్నారు. అయితే గాజాలో తన దాడులను మరింత విస్తరించేందుకు ఇజ్రాయిల్ సన్నద్ధమవుతోంది. కీలకమైన ప్రాంతాల్లో ఇప్పటికే దాడులు మొదలయ్యాయి. వేలాదిమంది రిజర్విస్టలను కూడా రంగంలోకి దించింది. అయితే తాజాగాదాడులను మరింత ఉధృతం చేసినట్లైతే గాజాలో పరిస్థితులు అదుపు తప్పుతాయని ఐక్యరాజ్య సమితి ఇప్పటికే హెచ్చరించింది. ఇజ్రాయిల్ ఆర్మీ వైఖరితో ఇప్పటికే ఆహార డెలివరీలకు సవాళ్ళు ఎదురయ్యాయని నార్వే శరణార్థ మండలి ప్రకటించింది. గాజాలో ఆహార సరఫరాలను సమన్వయంచేసే సహాయక గ్రూపుల సంకీర్ణ సంస్థ ఇది. గతంలో ఎన్నడూ లేని రీతిలో విపరీతమైన ఆంక్షలను, కట్టుబాట్లను ఎదుర్కొంటున్నామని ఆ సంస్థ ప్రతినిధి షాయినా లౌ శుక్రవారం చెప్పారు. ఉధృతమైన మిలటరీ కార్యకలాపాల వల్ల తమ కార్యకలాపాలు మరింత దెబ్బ తింటున్నాయని చెప్పారు. విస్తరించిన సైనిక చర్యలో భాగంగా ఆర్మీ దాడులు కూడా మొదలుపెట్టినట్లు మిలటరీ ప్రతినిధి ఆదారీ శుక్రవారం ఎక్స్ పోస్టులో తెలిపారు. ''ఇక వేచి వుండేదిలేదు. ప్రాథమిక కార్యకలాపాలు ఆరంభమయ్యాయి.'' అని ప్రకటించారు. నగర శివార్లలో ప్రస్తుతం దాడులు ఉధృతంగాకొనసాగుతున్నాయన్నారు.

## సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం




– సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం...
– ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ...

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ: బంజారా, లంబాడా, సుగాలీల ఎస్టీ హెూదాను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై సమాధానం ఇవ్వాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ మూడు వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మరికొందరు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి, అల్లంకి రమేశ్ ఈ ఏడాది జూలై 24న పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కాదని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వలస వచ్చి అక్కడి అసలైన గిరిజనులకు ఉద్దేశించిన హక్కులను కొల్లగొట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతకు ముందు వారు బీసీ జాబితాలో ఉన్నారని గుర్తుచేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన సందర్భంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉందని, ఆ సమయంలో లంబాడా, సుగాలీలను ఆంధ్రా ప్రాంతంలో ఎస్టీలుగా గుర్తించారని, కానీ హైదరాబాద్ స్టేట్‌లో కాదని స్పష్టం చేశారు. కాసు బ్రహ్మానందం రెడ్డి కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో ఏదైనా ఒక రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఒక కులానికి చెందిన వారు ఎస్టీలు, మరికొన్ని జిల్లాల్లో బీసీలుగా ఉండడం సరికాదని అభిప్రాయపడ్డారని అందువల్లే ఆ మూడు కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణ, ఏపీలు రెండు రాష్ట్రాలుగా విడిపోవడంతో తెలంగాణలో వారిని తిరిగి బీసీ సామాజిక వర్గంలో చేర్చాలని ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ జె.కె మహేశ్వరి, జస్టిస్ విజరు బిష్ణోరులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు గతంలో మాదిరిగా వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం ఆర్టికల్ 342కు వ్యతిరేకమని వాదనలు వినిపించారు. ఈ వర్గాలు విద్యా, ఆర్థిక అంశాల్లో ఎస్టీ జాబితాల్లోని ఇతర వర్గాల కంటే అభివృద్ధి చెందారని బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు. తద్వారా నిజమైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని వాదనలు వినిపించారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకొన్న ధర్మాసనం సమాధానం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9 కి వాయిదా వేసింది.

## సురవరం పేరు చరిత్రలో శాశ్వతంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటాం

– నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన కామ్రేడ్ సురవరం...
– ప్రజలతో గుర్తింపబడిన మహనీయుల పేర్లు ఈ రాష్ట్రంలో శాశ్వతంగా నిలవా...
– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పేరు చరిత్రలో శాశ్వతంగా ఉండే విధంగా రాష్ట్ర మంత్రిమండలిలో చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. "సిద్ధాంతాలు చెప్పడమే కాదు. నమ్మిన సిద్ధాంతం కోసం 65 సంవత్సరాలు నిబద్ధతతో జీవించడం ద్వారా సురవరం కి ఆ గౌరవం దక్కింది. వారు ఏ జెండాను మోశారో, ఏ జెండా మోయడం గొప్పగా భావించారో.. చివరి శ్వాస తర్వాత కూడా ఆ జెండా నీడనే విశ్రమించడం అత్యంత అరుదు. ప్రజలతో గుర్తింపబడిన మహనీయుల పేర్లు ఈ రాష్ట్రంలో శాశ్వతంగా నిలవాలి. అందుకే తెలుగు విశ్వ విద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు, కోఠీ మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టుకున్నాం. సామాన్య ప్రజల్లో చైతన్యం నింపి గోల్కొండ కోటను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న అందరికీ స్ఫూర్తిగా నిలవాలని ట్యాంక్‌బండ్‌పై వారి విగ్రహాన్ని ప్రతిష్టించుకుంటున్నాం. ఒక ప్రాంతం నుంచి సమాజంలో గుర్తింపు పొందిన ఉన్నప్పుడు చెప్పుకోవడానికి ఆ ప్రాంత వాసులకు గర్వంగా ఉంటుంది. మొదటి తరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణా రావు రెండో తరంలో జైపాల్ రెడ్డి, సురవరం సుధాకర్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు వన్నె తెచ్చారు. వారెప్పుడు సమాజంలో గౌరవం పొందుతూనే ఉంటారు. సురవరం విజయలక్ష్మి చిన్న కోరికలు కోరారు. వారి గౌరవం ఆలంపూర్ శాసనసభ నియోజకవర్గానికే కాదు. సురవరం సుధాకర్ రెడ్డి గౌరవం, రాష్ట్ర స్థాయిలో ఉండే విధంగా శాశ్వతంగా గుర్తుంచుకునే విధంగా మంత్రివర్గంలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతం సమాజంలో ప్రజాస్వామిక మూల సిద్ధాంతానికి విరుద్ధంగా పెరిగిపోతున్న విపరీత పోకడలను అడ్డుకోవలసిన అవసరం ఉంది. ప్రజల ప్రాథమిక హక్కులను హరించే ప్రమాదకర పరిస్థితులను తలెత్తుతున్నాయి. ప్రజలను చైతన్య పరిచే ఆలోచన ఎవరూ చేయడం లేదు. అందుకోసం ఐక్య కార్యాచరణ నిర్మించుకోవాలి. అప్పుడే సురవరం లాంటి నేతకు ఘనమైన నివాళి.." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సంస్మరణ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సురవరం విజయలక్ష్మి, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా , సీనియర్ నాయకులు కె. నారాయణ, కేవీపీ రామచందర్ రావు, రామకృష్ణ , శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కమ్యూనిస్టు నాయకులు పాల్గొన్నారు.




## కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై రేపటి నుంచి శాసనసభలో చర్చ జరగనుందని, ఈ చర్చకు కేసీఆర్ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పును స్వయంగా అంగీకరించినట్లే అవుతుందని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్పు జరిగింది కాబట్టే కేసీఆర్ భయపడుతున్నారని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆ భయంతోనే ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ఆరోపించారు. "అసెంబ్లీకి రావాల్సిందే.. తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సభకు వచ్చి చర్చలో పాల్గొని, ప్రభుత్వ ఆరోపణలకు జవాబివ్వాలని సవాల్ విసిరారు.

## 'రామసేతు'పై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు



'రామసేతు'ను జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని కోరుతూ ఇదివరలో కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్యస్వామి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణచేపట్టింది. దీనిపై స్పందన తెలుపమని కోరతూ కేంద్రానికి నోటీసులు జారీచేసింది. రామసేతుకు సకాలంలో జాతీయ స్మారక హెూదానివ్వాలని, జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆర్కియాలసికల్ సర్వే ఆఫ్ ఇండియాతో సర్వే చేయించాలని గతంలో సుబ్రమణ్యస్వామి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా విచారణ చేపట్టారు. కాగా సుబ్రమణ్య స్వామి తరపున సీనియర్ న్యాయవాది విభా మఖిజా వాదలను వినిపించారు. రామసేతు ప్రదేశం పలువురి నమ్మకాలతో ముడిపడి ఉందని, మరోవైపు 'సేతు సముద్రం షిప్ ఛానెల్ ప్రాజెక్ట్' కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంపిక చేసుకోవాలని, తద్వారా రామసేతుకు ఇబ్బంది కలుగకుండా ఉంటుందని సుబ్రమణ్య స్వామి మరో పిటిషన్ కూడా వేశారు. ప్రస్తుతం అది సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. రామసేతు స్మారక చిహ్నమా, కాదా? అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్ల తరబడి నాన్చుతోందని ఆయన తన పిటిషన్‌లో ఆక్షేపించారు. కాగా నాటి ధర్మాసనం దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

## గొర్తి ఈశ్వరయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యకు 15 వేల నగదు ప్రధానోత్సవం



**-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ట్రస్ట్ అండ దండలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ నందు గొర్తి ఈశ్వరయ్య ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాల టాపర్ మా రోజు దివ్యకు ట్రస్టు వ్యవస్థాప ఫౌండర్ ఉషబాల , పవన్ కుమార్ లు శనివారం రోజున 15 వేల రూపాయల నగదు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు ఉషబాల , పవన్ కుమార్ లు మాట్లాడుతూ మా తల్లి దండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి ట్రస్ట్ ను ప్రారంభించి ప్రతి ఏటా ఇటువంటి నగదు పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక గంజ్ ఉన్నత పాఠశాలలో గత 15 సంవత్సరాలు గా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్రం నుంచి నగదు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగు తుంది. ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఉత్తీర్ణత కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ట్రస్టు చైర్మన్ ఆదేశాల మేరకు నగదు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని విద్యార్థులు పట్టుదలతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు శ్రీనాథ్ రెడ్డి , ప్రవీణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ , సీనియర్ ఉపాధ్యాయులు కట్కూరి ప్రభాకర్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దుండిగల్ పోలీస్ స్టేషన్ కు దాతలు ఇన్వర్టర్లు బహూకరణ



**దుండిగళ్, ఆగష్టు 30(మన వార్త ప్రతినిధి రాజు)** దుండిగల్ పోలీస్ స్టేషన్ ఇన్వర్టర్లు పనిచేయకపోవడంతో, కరెంటు పోయినప్పుడు పోలీస్ అధికారులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని,130 డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ కు కరెంట్ ఇన్వర్టర్లు విరాళంగా బహుకరించారు. ఈ సందర్భంగా దాతలను పోలీస్ అధికారులు అభినందించారు. దాతల సహకారంతో ప్రభుత్వ సంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, కరణ్, చందు శ్యామ్ లు పాల్గొన్నారు.

## ఎస్సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల ఆకస్మిక తనిఖీ



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బాలికల ఎస్సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల , కళాశాల ని శనివారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రేయర్ లో పాల్గొన్నారు. స్కూల్ లో టీచర్స్ అందరూ వస్తున్నారా.. ఎవరైనా ఆబ్సెంట్ అవుతున్నారా..అని స్కూల్ లో ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని అడిగారు.మర మత్తులు చేయించాలని విద్యార్థులు , ప్రిన్సిపాల్ కోరడంతో పంచాయతీ రాజ్ ఈఈ కి ఫోన్ చేసి వెంటనే చేయించాలని ఆదేశించారు. స్కూల్ పరిసరాలలో కూడా డోజర్ పెట్టి గడ్డి మొక్కలు లేకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు. విద్యార్థులని వారి యొక్క జీవిత లక్ష్యం ఏంటి అని అడిగారు..మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడానికి బాగా కష్టపడి చదువుకోవాలి , మీకు ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్ గా నేను మీ సమస్యలను పరిష్కరిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దారుణ హత్య..



**జమ్మికుంట, ఆగష్టు 30( మన వార్త ప్రతినిధి):** మహిళా దారుణ హత్యకు గురైన సంఘటన ఇల్లంతకుంట మండలంలో చోటు చేసుకుంది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలంలోని టేకూర్తి గ్రామంలో 30 సంవత్సరాలు గల ఓ మహిళ శనివారం దారుణ హత్యకు గురైంది. ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రవెన రాములు హుజరాబాద్ ప్రాంతానికి చెందిన తిరుమల అనే అవివాహిత మహిళను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఎనిమిది సంవత్సరాల తర్వాత గర్భిణి అని తెలవడంతో కుటుంబంలో గొడవలు మొదలయ్యాయి. రాములుకు కనగర్తి గ్రామానికి చెందిన రేణుక తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు 10 సంవత్సరాల క్రితం వీరి మధ్య గొడవలు జరిగి రాములు మొదటి భార్య రేణుక కుమారులను రాములు వద్ద వదిలి తన పుట్టింటికి వెళ్ళింది. ఎనిమిది సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడిన తిరుమలను వివాహం చేసుకుని ఇంటికి తీసుకొచ్చాడు. అప్పటినుండి కుటుంబంలో గొడవలు ప్రారంభమయ్యాయి. రాము కుమారులు తన మొదటి భార్య దగ్గరికి వెళ్లి బ్రతిమిలాడి టేకుర్తి గ్రామానికి తీసుకువచ్చారు. అయినా అప్పుడప్పుడు గొడవలు జరుగుతుండేవి, మొదటి భార్య రేణుకకు రాములు ఒక ఇంటిని నిర్మించి ఇచ్చాడు.అప్పటినుండి రేణుక ఇద్దరు కుమారులతో ఆ ఇంటిలో నివాసం వుంటుంది. పెద్ద భార్య రేణుక, ఇద్దరు కుమారులతో తిరుమలకు ఇటీవల గొడవలు జరిగాయని గ్రామస్తులు తెలిపారు. చిన్న భార్య గర్భవతి కావడంతో పనులకు వెళ్లకుండా ఇంట్లోనే వుంటుంది.రేణుక కుమారులే తిరుమలను గొంతు కోసి హత్య చేశారని పోలీసులు అనుమానిస్తున్నారు.వారి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన జమ్మికుంట, ఇల్లంతకుంట మండలాలకు ధారాళంగా పాకింది. భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు, నిందితులను పట్టుకుంటామని సీఐ లక్ష్మీనారాయణ వెల్లడించారు.

## భక్తుల మనోభావాలు కాపాడాలి

**-అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తే సహించేది లేదు: విశ్వహిందు పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు...**

**వేములవాడ ఆగష్టు 30 ( మన వార్త ప్రతినిధి)** అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతను దెబ్బతిస్తే తాము సహించబోమని విశ్వ హిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు హెచ్చరించారు.దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని భీమేశ్వర ఆలయంలో జరుగుతున్న పనులు భక్తుల మనోభావాలను దెబ్బతింటున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.అన్యమతస్తులను పనులకు పెట్టుకోవడం, వారు చెప్పులు వేసుకుని ఆలయ పరిసరాల్లో పనిచేయడం పై మండిపడ్డారు.ఈ వ్యవహారంపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు కాంట్రాక్టర్‌ను వెంటనే బ్లాక్‌లిస్టులో పెట్టాలని,లేకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు తక్షణమే నిర్ణయించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30( మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాలను పెంచి అమలు చేయాలని,కనీస వేతనాల సలహా మండలి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారస్ చేసి నాలుగు నెలలు కావస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలుకు చర్యలు చేపట్టకపోవడం సరికాదని,తక్షణమే వేతనాలను పెంచి అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కేడబ్ల్యు కృష్ణఫర్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విసుగు చెందిన కాంట్రాక్ట్ కార్మికులు ప్రస్తుత ప్రభుత్వంలో వేతనాలు పెంచుతారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నప్పటికీ వేతనాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు.కనీస వేతనాల సలహా మండలి ఏప్రిల్ నెలలో నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారస్ చేయగా ఎందుకు పక్కన పెడుతున్నారని, ఇది కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపూదల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.తక్షణమే వేతనాలను పెంచాలని, సింగరేణి సంస్థకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల నుండి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాను నిర్ణయించి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్, వై రాజు, చుక్కయ్య, ఆదిలక్ష్మి, మణెమ్మ, మాధవి,సుశీల, వెంకటేశ్వర్లు,రాము, చంద్రశేఖర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి కలెక్టర్ ఆర్థిక చేయూత



**-క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం..**

**-ఇద్దరికి కలిపి రూ. 1,75,000 అందజేత..**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు....**

**రాజన్న సిరిసిల్ల, ఆగష్టు - 30 ( మన వార్త ప్రతినిధి )** చిన్నారి వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్ కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు (కొడుకు, కూతురు) జన్మించారు. అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించారు. కొడుకు హైదరాబాద్ లోని దవాఖాన లో చికిత్స పొందుతున్నాడు. తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు కలెక్టర్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.చిన్నారి వైద్యానికి రూ. 50 వేల చెక్కును జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు.క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం సిరిసిల్ల పట్టణానికి చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ ...బోనాల వెంకటేష్ వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు చిన్నారి, క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు అభినందనీయం



**గజ్వేల్ ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి**

సిద్ది పేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వ వార్డులోని వినాయక్ నగర్ వాసవి నగర్ కాలనీలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ద్వితీయ సంవత్సరం వైభవంగా గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు,శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాల లో పాల్గొని, భక్తులకు అన్నపసాదం అందజేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేసిన కాలనీవాసులు అభినందనీయులు అని, వాసవి వినాయక్ నగర్ కాలనీ సభ్యుల సౌజన్యంతో మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు స్టీల్ ప్లేట్ లో మహా అన్నప్రసాదం,అల్పాహారం అందజేయడం శుభ పరిణామం అని,ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గణపతి విగ్రహ దాత నేతి శ్రీలత సంతోష్ దంపతులు, మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య,లయన్ దొంతుల సత్యనారాయణ, ఉప్పల కృష్ణమూర్తి,అల్లాడి శ్రీనివాస్,కాశీనాథ్, అత్తెల్లి శ్రీనివాస్, గంగిశెట్టి పవన్, మల్యాల వెంకటేశం,మహిళలు, చిన్నారులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధన పోరాట సభను విజయవంతం చేయండి



**-పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో డి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి...**

**వేములవాడ ఆగష్టు 30 ( మన వార్త ప్రతినిధి)**

2004 సెప్టెంబర్ ఒకటి నుండి అమలులోకి వచ్చినటువంటి కొత్త పెన్షన్ విధానం ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, కొత్త పెన్షన్ విధానం రద్దు కొరకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు సెప్టెంబర్ ఒకటవ తేదీ నాడు, నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సిపిఎస్ ఉద్యోగ ,ఉపాధ్యాయ మిత్రులందరూ తరలివచ్చి కొత్త పెన్షన్ విధానం పై ఉన్నటువంటి వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాలని జడ్పీహెచ్ఎస్ కోనాయపల్లి లో డి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు శ్రీ రఘు శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ పోస్ట ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కొరకు టీజాక్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి నిరసన కార్యక్రమాలు ఉన్నాయని సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు విస్మరించకుండా సిపిఎ డిటిఎఫ్ మహమ్మారిని రద్దు చేసినతరకు ప్రభుత్వంపై పోరాటం చేయడంలో భాగస్వామ్యులు కావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు నారాయణరెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా డి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్, మంగళగిరి చక్రపాణి, నిజానపు పర్శ రాములు , దేశెట్టి మల్లేశం, ఎలగందుల శ్రీనివాస్, వెంగళ శ్రీనివాస్,ఐలయ్య మొ...వారు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ

**చందుర్తి, ఆగష్టు 30 (మన వార్త )**

చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి హాజరైన చందుర్తి ఆర్ ఐ శ్రీనివాసులు,చందుర్తి ఏ ఎస్ ఐ ఆనందం,మాట్లాడుతూ,సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కలిగించొద్దని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. కుల, మత, వర్ణ భేదం, వివక్ష, అంటరానితనం రూపుమాపాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లాగా కలిసి మెలసి ఉండాలన్నారు. పౌరులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. సమాజం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతీ ఒక్కరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి డిప్యూటీ తహసీల్దార్ , పంచాయతీ సెక్రటరీ అను దీప్తి , గ్రామ పంచాయతీ అధికారులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట వివరాలు సేకరించిన వ్యవసాయ శాఖ అధికారులు

**నార్సింగి ఆగష్టు 30 (మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండడంతో పంటలు కూడా నీట మునిగిపోయాయి. మునిగిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ అన్నారు. మండలంలో వర్షాల వలన దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు,కుంటలు నిండి మత్తడి దుంకుతున్నాయి. వరద నీటితో కొన్ని ప్రాంతాలలో పంట పొలాలు నీట మునిగిపోయాయి. అలా నీటితో నిండిపోయిన పంట పొలాలను పరిశీలించిగా ఇప్పటి వరకు మండల పరిధిలో ప్రాథమికంగా వరి 253 మంది రైతులకు సంబంధించి 280 ఎకరాలలో దెబ్బతినట్లు ప్రాథమికంగా అంచనా వెయ్యటం జరిగిందన్నారు. పంటలకు సంబంధించి నివేదికలు తయారు చేసినట్లు చెప్పారు. నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు దివ్య,విజృంభణ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30( మన వార్తా ప్రతినిధి )**
కొత్తగూడెం ఆగస్ట్ 30( ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లతో రూపకల్పన చేసిన బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐ డి ఓ సి కార్యక్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో స్టాఫ్ రిపోర్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో ఎదురయ్యే సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తారని వారి సేవలు వెలకట్టలేని అని . ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలతో మమేకమై ఉండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ని అభినందించి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల అందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్. అనంతరం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు అందరూ కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.



## 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌ల బ్రోచర్ ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30( మనవార్త ప్రతినిధి)**:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి జిఎం పర్సనల్ ఐఆర్ & పిఎం కవితా నాయుడు, జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను జిఎం పర్సనల్ వెల్ఫేర్ కవితా నాయుడు జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్) జి.వి.కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవితా నాయుడు మాట్లాడుతూ సింగరేణి వార్తల సేకరణలో మీడియా ప్రతినిధులు ముందుండి కవరేజ్ అందిస్తున్నారని, జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. 33 మంది మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్పొరేట్ కమ్యూనికేషన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉదయ్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మమ్మ ఎంక్లేవ్‌లో డ్రైనేజీ పైపులైన్ పనుల ప్రారంభం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 30 మన వార్త :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆమోదం పొందిన డ్రైనేజీ పైపులైన్ పనులు మచ్చ బొల్లారం 133 డివిజన్ లక్ష్మమ్మ ఎంక్లేవ్‌లో ప్రారంభమయ్యాయి. ఈ పనులను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెలిమెల మహేష్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాలనీలో డ్రైనేజీ సమస్యలు ఎక్కువ కాలంగా ప్రజలను ఇబ్బందులు పెట్టాయి. ఎమ్మెల్యే సహాయంతో ఇప్పుడు పనులు ప్రారంభమవడం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది” అని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, శోభన్, జావీద్, పవన్, సురేష్, శ్రీదేవి, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు గోపాల్, జైపాల్ రెడ్డి, రాజేష్, శ్రీనివాస్, కాళేశ్వర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.




## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు, ఉదయం నుండి బారులు తీరిన రైతులు

**-యూరియా కోసం చెప్పులు వరుసలో పెట్టి వరుసలో నిలబడ్డ రైతులు...**

**చేగుంట ఆగష్టు 30 (మన వార్తా ప్రతినిధి)** ప్రభుత్వం ఓవైపు యూరియా కొరతలేదని రైతులు అధైర్య పడద్దని చెప్తున్నా ఇక్కడ మాత్రం ప్రతిరోజు యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు, చేగుంట మండలంలో యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం నుండి చెప్పులను వరుసలో పెట్టి నిలబడ్డారు, 5 ఎకరాల పొలం నాటు వేసుకున్న ఒక వ్యక్తికి ఒక యూరియా సంచి ఇవ్వడంతో వరి పంటకు యూరియా సరిపోకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని రైతులు వాపోయారు, ఉదయం 5 గంటల నుండి ఇంటి వద్ద పనులన్నీ మానుకొని వరుసలో వచ్చి నిలబడటం జరుగుతుందని, ఒక వ్యక్తికి ఒక యూరియా సంచి ఇవ్వడంతో భార్యాభర్తల వచ్చి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని రైతులు వాపోయారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని రైతుల కోరుతున్నారు.



## పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు




**-ఆగస్టు30బీ హన్మకొండ జిల్లాబీ పరకాల పట్టణం.. (మన వార్త ప్రతినిధి రమేష్)**
పరకాల పట్టణంలోని ప్రభుత్వ గౌట్ హై స్కూల్ ప్రిన్సిపల్ గౌస్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి సన్మానం చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ గౌట్ హైస్కూల్ విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం వారు సొంతగా డబ్బు ఖర్చు పెట్టి ఆటోల సైతం వివిధ గ్రామాలకు పంపి విద్యార్థులకు విద్యను అందించారు. అంతే కాకుండా ఆ స్కూల్లో ఉన్న ఉపాధ్యాయులు ముందుకు రావడం జరిగింది. విద్యార్థులు చదువుకుంటే ఉన్నత స్థాయికి వెళ్తారనే లక్ష్యంతో స్కూల్లో ఉన్న ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు అందే విధంగా చేస్తున్నారు. స్కూల్లో ఉన్న పిల్లలు ఉపాధ్యాయుడు పదవి విరమణ అవుతుంటే విద్యార్థులు బాధకు గురయ్యారు. ఇలాంటి ఉపాధ్యాయులు దొరకడం మాకు అదృష్టం మీ మాటలు విని మేము చాలా నేర్చుకున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, విజయ్, సందీప్ పాల్గొన్నారు.

## రేపు జరగబోయే పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30 (మనవార్త ప్రతినిధి)** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు వచ్చే నెల 10 వ తేదిన కొత్తగూడెం నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయడానికి పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశం రేపు ఆదివారం 31వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు పాల్వంచ భద్రాచలం రోడ్డులోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ నందు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా పాల్వంచలోని కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు నివాసంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్నటువంటి నాయకులు మాజీ పాల్వంచ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ లు మాట్లాడుతూ కేటీఆర్ కొత్తగూడెం నియోజకవర్గ పర్యటన వచ్చేనెల 10 వ తేదీన ఉంటుందని ఈ పర్యటనలో భాగంగా కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ నాయకులతో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొంటారని రేపు జరగబోయే ఈ సమావేశానికి పాల్వంచ పట్టణ, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, పూసల విశ్వనాథం, కాంపెల్లి కనకేష్ పటేల్, ఎచ్చర్ల రమణమూర్తి నాయుడు, కనకాల బాలకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, మడి సరస్వతి, ముగితే గురవయ్య, బట్టు మంజుల, దొడ్డి సురేష్, శీలం సమ్మయ్య గౌడ్, భూక్య చందు నాయక్, కాలేరు సింధు తపస్వి, గుండాల వెంకటనారాయణ, మడి ఈశ్వర్, యన్. వీరభద్రం, ఆర్ వి రమణ, కాలేరు అఖిల్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాజీగూడ కల్వర్ట్ రోడ్డును పరిశీలించిన మైనంపల్లి హనుమంతరావు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 30 మన వార్త :** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 135 డివిజన్ లోని వెంకటాపురం ఖానాజీగూడ కల్వర్ట్ రోడ్డును పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, అధికారులతో చర్చించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ జి.కృష్ణ గౌడ్, బి.ఎన్.రమేష్, కేబుల్ శేఖర్, కిట్టు, శివ, నరేష్, మధుసూదన్ గౌడ్, బల్వీర్, సుదీష్, శ్రీనివాస్ గౌడ్, భవిత, శశికళ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ తనతో ఉంటానని హనుమంతరావు స్పష్టం చేశారు.

## వినాయక చవితి వేడుకలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఆహ్వానం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 30 మన వార్త** :మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని వివిధ కాలనీల వాసులు తమ కాలనీల్లో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యేను వ్యక్తిగతంగా కలసి ఆహ్వాన పత్రాలు అందజేస్తూ, వేడుకలలో ఆయన సాన్నిధ్యం మరింత శోభాయమానంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు సామాజిక సౌహార్దం, ఐక్యతకు ప్రతీక. కాలనీల్లో ఇలాంటి ఉత్సవాలు ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయి అని తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**రామాయంపేటఆగష్టు 30(మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గత 75 సంవత్సరాలుగా వినయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నా,రు దాన్లో భాగంగా వజ్రోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నారు, నేడు వినాయక మండపంలో సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించి గణపతి పూజలను నిర్వహించారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు మాట్లాడుతూ రామాయంపేట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సామూహిక హనుమాన్ చాలీసా తో పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, స్వామి వారి కృప కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండి రైతులంతా కూడా సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, కార్యదర్శి పల్లెర్ల రమేష్, కోశాధికారి గుండు సత్యనారాయణ, ఆర్యవైశ్య మహిళా సభ అధ్యక్షురాలు ఎనిసెట్టి శ్రీవాణి, కార్యదర్శి బొమ్మెర్ల లావణ్య, కోశాధికారి గుండు శ్యామల, ఎనిశెట్టి అశోక్, కందుకూరి శ్రీనివాస్, చూడ కిరణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పోష్ చట్టం 2013 పై ఇంటర్ ఫేస్ సమావేశం



**-ఆశ మహిళలతో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ఏఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజు పోష్ చట్టం 2013 సమర్థవంతమైన అమలు కోసం మహిళలకు వేధింపు రహిత పని ప్రదేశాల నిర్మాణం పై ఇంటర్ ఫేస్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరయ్యారు. సమావేశంలో ఆశ కార్యకర్తలు , మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఏ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పురుషులతో సమానంగా కలిసి తిరిగే సమాజం కోసం చేపట్టింది అన్నారు. మీరు పని చేసే ఉద్యోగంలో ఎలాంటి వేధింపులు ఉన్నా ఈ చట్టం మీకు ఉపయోగపడుతుంది అన్నారు. ఈ చట్టం గురించి మీరు పనిచేసే చోట , మీతో కలసి పనిచేసే మహిళలు అవగాహన కల్పించాలి అన్నారు. ప్రధానంగా ఈ చట్టం ఉద్దేశం వ్యక్తి ని శిక్షించడం కన్నా ఒక వ్యక్తి ని మార్చడం అని అన్నారు. ఆశలు అందరూ కూడా మీయొక్క గ్రామంలో హెల్త్ క్యాంపు లో చేసినపుడు ఏమైనా విష జ్వరాలు వస్తే జిల్లా ఆసుపత్రి కి తరలించి మెరుగైన చికిత్స అందించాలని చెప్పారు. ప్రధానంగా ఆశలు చేయాల్సింది జిల్లా ఆసుపత్రి లో నార్మల్ డెలివరీ లు అయ్యేలా చూడాలి అన్నారు .గర్భిణీలు లు 9 నెలలు మన ఆసుపత్రి లో చెకప్ లు చేయించుకొని ప్రైవేట్ కి వెళ్తున్నారు అలా వెళ్తున్న వారిని గుర్తొచ్చి వారికి వాళ్ళ కుటుంబం సభ్యులతో కలిసి మాట్లాడి వాళ్ళకి ధైర్యం చెప్పి ప్రభుత్వ ఆసుపత్రి లో డెలివరీ అయ్యేలా చెయ్యాలి అని చెప్పారు.

## పోష్ చట్టం 2013 పై ఇంటర్ ఫేస్ సమావేశం



**-ఆశ మహిళలతో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ఏఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజు పోష్ చట్టం 2013 సమర్థవంతమైన అమలు కోసం మహిళలకు వేధింపు రహిత పని ప్రదేశాల నిర్మాణం పై ఇంటర్ ఫేస్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరయ్యారు. సమావేశంలో ఆశ కార్యకర్తలు , మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఏ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పురుషులతో సమానంగా కలిసి తిరిగే సమాజం కోసం చేపట్టింది అన్నారు. మీరు పని చేసే ఉద్యోగంలో ఎలాంటి వేధింపులు ఉన్నా ఈ చట్టం మీకు ఉపయోగపడుతుంది అన్నారు. ఈ చట్టం గురించి మీరు పనిచేసే చోట , మీతో కలసి పనిచేసే మహిళలు అవగాహన కల్పించాలి అన్నారు. ప్రధానంగా ఈ చట్టం ఉద్దేశం వ్యక్తి ని శిక్షించడం కన్నా ఒక వ్యక్తి ని మార్చడం అని అన్నారు. ఆశలు అందరూ కూడా మీయొక్క గ్రామంలో హెల్త్ క్యాంపు లో చేసినపుడు ఏమైనా విష జ్వరాలు వస్తే జిల్లా ఆసుపత్రి కి తరలించి మెరుగైన చికిత్స అందించాలని చెప్పారు. ప్రధానంగా ఆశలు చేయాల్సింది జిల్లా ఆసుపత్రి లో నార్మల్ డెలివరీ లు అయ్యేలా చూడాలి అన్నారు .గర్భిణీలు లు 9 నెలలు మన ఆసుపత్రి లో చెకప్ లు చేయించుకొని ప్రైవేట్ కి వెళ్తున్నారు అలా వెళ్తున్న వారిని గుర్తొచ్చి వారికి వాళ్ళ కుటుంబం సభ్యులతో కలిసి మాట్లాడి వాళ్ళకి ధైర్యం చెప్పి ప్రభుత్వ ఆసుపత్రి లో డెలివరీ అయ్యేలా చెయ్యాలి అని చెప్పారు.

## రాజన్న ఆలయానికి కొత్త ఈవోగా రమాదేవి బాధ్యతలు స్వీకారం



**వేములవాడ ఆగష్టు 30 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి దేవస్థాన కొత్త ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా ఎల్. రమాదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమాదేవి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వస్తివచనాలతో ఈవోకు ఆహ్వానం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ నిర్వాహక అధికారి జి. శ్రావణ్‌కుమార్, స్వామివారి ప్రసాదం మరియు చిత్రపటాన్ని రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, శ్రీ వెల్ది సంతోష్, వి. వెంకట ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఎం. రాజేందర్, ఓ. భాస్కర్, బొడుసు మహేష్‌తో పాటు ఆలయ వేదపండితులు పాల్గొన్నారు.

## మండలంలో ఎటు చూసినా సమస్యలే..




**-బీఆర్ఎస్ నాయకుడు మల్యాల రాజశేఖర్ ఆవేదన...**

**ఇల్లంతకుంట,ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ప్రజలు రహదారులా గురించి,రైతన్నలు యూరియా కొరత గురించి,అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని అనంతారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్యాల రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలోని రహదారి..సమస్యలు తీవ్రంగా ఉన్నాయని,పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,పలు గ్రామాల ప్రజలు మండలానికి వెళ్లడానికి ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రైతులేమో పంటలు పండించినా,అత్యవసరమైన దశలో యూరియా అందక ముప్పు తిప్పలు పడుతున్నారని పేర్కొన్నారు."మండలంలో ఇన్ని సమస్యలు ఉన్నా అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఈ విషయాలు ఎమ్మెల్యే దృష్టికి వెళ్తున్నాయా? లేక ఎమ్మెల్యేనే పట్టించుకోవడంలేదా?అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే మండల ప్రజలతో,రైతులతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించక తప్పదని స్పష్టం చేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేసిన పామేనా భీమ్ భరత్



**మొయినాబాద్ ఆగష్టు 30:(మన వార్త ప్రతినిధి )** చేవెళ్ల నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిన చేసిన చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్,ఆసుపత్రి లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం అని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య, మాజీ ఎంపీటీసీ కేబుల్ రాజు, బకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు బిక్షపతి, మండల ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి, డైరెక్టర్ బొక్క బాలకృష్ణ రెడ్డి,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సహంతో యెల్లో డే వేడుకలు...



**ఇల్లంతకుంట ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ ప్రైమరీ స్కూల్ యెల్లో డే ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. పసుపు రంగు బెలూన్లు,పువ్వులు,చిత్రాలతో తరగతి గదులు అలంకరించబడ్డాయి. విద్యార్థులు పసుపు రంగు పండ్లు,కూరగాయలు,పూలతో చేసిన నమూనాలను ప్రదర్శించారు. చిన్నారులు పాటలు పాడి,నృత్యాలు చేసి కార్యక్రమాన్ని ఆనందభరితంగా మార్చారు. ఉపాధ్యాయులు పసుపు రంగు ప్రాధాన్యత,అది సూర్యుడు,శక్తి,ఉత్సాహానికి ప్రతీక అని విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ,థెరిస్సా,లావణ్య,శాలు,చిన్మాయ్,సంధ్య,స్వప్న,ప్రీతి లు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండలంలో రాజకీయ పార్టీల అధ్యక్షుల సమావేశం



**-ఎల్కతుర్తి ఎం.పి.డీ.ఓ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది...**

**ఎల్కతుర్తి ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి ఎం.పి.డీ.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వార్డ్‌వారీగా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, పోలింగ్ స్టేషన్ల వ్యవస్థపై చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి సి. హెచ్. ఇంద్రసేన రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు మహ్మద్ నసూర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్, బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్, సిపిఐ కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్, బీఎస్‌పి అధ్యక్షులు దాట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రతి పార్టీ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా నిర్వహణ జరగాలని వారు కోరారు.

## దాసు సురేష్ కుటుంబాన్ని పరమర్శించిన బీసీ సంఘం నాయకులు



**హనుమకొండ ఆగస్టు30(మనవార్త ప్రతినిధి):** శనివారం హన్మకొండ లో బీసీ రాజ్యాధికార సమతి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ తండ్రి కీ.శే.దాసు రఘురామ్ రిటైర్డ్ ఎస్సై ఇటీవల మృతి చెందగా బీసీ సంక్షేమ సంఘము వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కీ.శే రఘురామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమారస్వామి,బీసీ రాజ్యాధికార సమతి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,మారేపెల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ కు డాక్టరేట్ ప్రధానం....



**వేములవాడ ఆగష్టు 30 ( మన వార్త ప్రతినిధి )** నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ కు ఇంటర్నేషనల్ అక్రీడియేషన్ ఆర్గనైజేషన్ అమెరికా వారి సహకారంతో వేదేక్ ఏసియన్ ఇంటర్నేషనల్ ఇన్సీ ట్యూషన్ యూనివర్సిటి పూర్తి సహకారంతో శనివారం రోజున గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. గత కొన్ని సంవత్సరాలనుండి నిస్వార్థంగా సామజిక సేవలు అందిస్తున్న హుస్సేన్ కు డాక్టరేట్ రావడం చాలా గర్వించదగ్గ విషయమని రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు మన్ మోహన్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం రోజున జరిగిన సమావేశంలో సామజిక కార్యకర్తలు శ్రీకాంత్, పలువురు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**-పల్లె ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి...**

**-గర్భిణీ స్త్రీల టీకాలు పర్యవేక్షణలపై ఆర...**

**-పల్లె దవాఖాన సిబ్బందికి అంగన్వాడి టీచర్ కు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి** పల్లెలో నివసించే ప్రజలందరికీ వైద్యులు , సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు యాదగిరిగుట్ట మండలం గౌరాయ పల్లి గ్రామంలో గల పల్లె దవాఖాన ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లెలో నివసించే ప్రజలకు సకాలంలో వైద్య సేవలను అందించాలన్నారు. గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ , టీకాలు వేయడం జరుగుతుందా..అని ఆరాతీశారు. గ్రామంలో పారిశుద్ధ్యం పనులు సంబంధిత అధికారులు  చేస్తున్నారా..అని ఆరా తీశారు. గ్రామాలలో మెడికల్ క్యాంపులు చేశారా ఏమైనా జ్వరాలు వచ్చాయని తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలు తున్నందున సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఈ దవాఖానా పరిధిలో గత నెలలో ఎన్ని ఈ డి డి లు వచ్చాయని , ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు జరిగాయని తెలుసు కున్నారు. పిల్లలకి టీకాలు తేదీల ప్రకారం వేయాలన్నారు. అనంతరం గౌరాయపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి అంగన్వాడీ కేంద్రంలో ఎంత మంది గర్భిణీలు స్త్రీలు , బాలింతలు , పిల్లలు ఉన్నారని , అందరికీ మంచి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారా.. అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు జాగ్రత్తగా చూసుకోవాలని , వాతావరణ మార్పుల వలన ఎవరికి అయిన జ్వరం , జలుబు లాంటివి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్వేయర్లు "భూ'మంత్రకాళీ...




**- ముఖం చాటేసిన మదనాపురం మండల సర్వేయర్...**

**- జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆదేశాలు బేఖతరు చేస్తున్న మదనాపురం సర్వేయర్...**

**- ప్రభుత్వ సర్వేయర్లు అడుగుతే... ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతూ...**

**- అడిగింది ముట్టు జెబితే... అంత మనవైపే...**

**దేవరకద్ర,ఆగస్టు30(మన వార్త ప్రతినిధి)** కొన్నూరు గ్రామానికి చెందిన కొందరు భూమి కబ్జా చేశారని వనపర్తి కలెక్టర్ ప్రజావాణిలో చేయగా వారు వనపర్తి ఎస్పీకి కోన్నూరు శివారులో 402 సర్వేనెంబర్ లో మూడు ఎకరాల భూమి కబ్జా అయిందని చలాన్ కట్టిన రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు స్పందించకుండా ఆగస్టు 30వ సర్వే చేస్తానని నోటీసులు పంపించి సర్వే చేయకుండా ముఖం చాటేసిన మదనాపురం సర్వేయర్ అన్ని ఎస్టి ఎరుకలి కులస్తులు మన్యం,వెంకటయ్య,వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, మొగిలి,పద్మ, ఆంజనేయులు అందోళన చెందుతున్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూర్ గ్రామ శివారులోని మూడు ఎకరాల భూమి 402 భూ సర్వే కోసం రైతుల నెలల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు మాట్లాడుతూ...ప్రభుత్వ సర్వేయర్లు అడుగుతే... ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతూ వారినుంచి భారీగా దండుకుంటున్నారని,భూసర్వే కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రైతులను పట్టించుకునే వారే కరువయ్యారని,సర్వే కోసం కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరు గుతున్నా సర్వే పూర్తి కావడంలేదని ..... వాపోతున్నారు.మండల రెవెన్యూ సర్వేయర్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. భూ కొలతల కోసం రైతులు వస్తే చాలు... వారిని సవాక్షల ప్రశ్నలతో విసిగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సర్వేయర్లు భూ వివాదాలు, హద్దులు, గట్ల తేడాలు ఉన్నట్లు కొలతలకు వెళుతూ ఇరు వర్గాల వద్ద భారీగా ముడుపులు తీసుకుంటున్నారని గ్రామా రైతులంటున్నారు.భారీ ముడుపులు చెల్లిస్తేనే పనులు.. లేదంటే నై అంటూ సాకులు చెబుతు తిరస్కరిస్తున్నారు.ప్రభుత్వ సర్వేయర్ అందుబాటు లో లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో డబ్బులు వెచ్చించి ప్రైవేట్ సర్వేయర్లతో భూములను సర్వే చేయించుకుంటున్నామని అన్నదాతలు వాపోతున్నారు.

# పౌర హక్కుల దినోత్సవంలోహాజరైన జిల్లా కలెక్టర్




**-జాతి వర్ణ మతం లింగ భేదాలకు అందరూ సమానులే జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయి పేట గ్రామంలో శనివారం రోజు జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మనిషికి సమాన హక్కులు , స్వేచ్ఛను అనుభవించేందుకు అవకాశం కల్పించే రోజే సివిల్స్ రైట్స్ డే అన్నారు. గ్రామంలో జాతి , వర్ణ , మతం , లింగ భేదాలకతీతంగా అందరూ సమానులే అన్నారు. మానవ విలువలను గుర్తు చేసుకొని వివక్షరహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామంలో అందరూ పిల్లలు విద్య అభ్యసించే విధంగా చూడాలన్నారు. గ్రామంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసే వారిని సన్మానించారు. గ్రామ ప్రజలు వారి సమస్యల గురించి కలెక్టర్ కు తెలపడం జరిగింది. గ్రామానికి వచ్చే కరెంటు లైన్ ఫీడర్ మార్చాలని ,ఎస్సీ లకు ఇచ్చిన సీలింగ్ భూమిని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసుకొని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని , వినతి పత్రాన్ని కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది. ఎస్సీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న మంచి నీళ్ల ట్యాంక్ తొలగించాలని కలెక్టర్ కు తెలిపారు. గ్రామంలో మురుగు నీరు వ్యవస్థ సరిగా లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీని తదుపరి మండల స్థాయి అధికారులు గ్రామ ప్రజలతో కలిసి సహ పంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్రె సుదర్శన్ జిల్లా ఎస్సీ , ఎస్టీ , డివిఎంసి సభ్యులు , మండల స్థాయి అధికారులు , ప్రజా ప్రతి నిధులు తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు



**మల్యాల, ఆగష్టు 30( మన వార్త ప్రతినిధి)** మల్యాల కేంద్రంలోని పెద్దమ్మ వాడలో ఇటీవల నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధిలో భాగంగా తన వంతు సహాయాన్ని అందించిన గడ్డం అఖిల్ ను ఆలయ నిర్వాహకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఆలయ ఫ్లోరింగ్ కు అవసరమైన గ్రానైట్ రాయి నిర్మాణానికి తోడ్పాటును అందించాడు. దీంతో ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. సత్కరించిన వారిలో ఆలయ నిర్వహకులు నీలం రవితో పాటు, కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఆలుమగలు చెరువు నింపడానికి కాల్వ పనులు ప్రారంభం



**గంభీరావుపేట ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి..** గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలోని నమాజ్ చెరువు దగ్గర శనివారం రోజు బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆలుమగలు చెరువు నింపడానికి కాల్వ పనులు ప్రారంభించారు, వారు మాట్లాడుతూ, ఆలుమగలు చెరువు కింద ఉన్నటువంటి దాదాపు 1000 ఎకరాలు పంట పండాలంటే చెరువు నిండాలని, కానీ అకాల వర్షాలు కురిసిన చెరువు మాత్రం నిండలేని పరిస్థితిలో ఉందని రైతులు చాలాసార్లు చెప్పారని, దానికి స్పందించిన కేటీఆర్, రవీందర్రావ్ సొంత నిధులతో, రైతులకు చెరువు నింపడానికి వెంటనే పనులు హిటాచి ద్వారా పనులు ప్రారంభించాలని, తెలుపగానే వెంటనే పనులు ప్రారంభించామని, దీనివల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వెంకటస్వామి తో పాటు, టౌన్ అధ్యక్షుడు వెంకట యాదవ్, కమలాకర్ రెడ్డి, పిట్ల శ్రీమతి, బండ రమేష్, ఎగదండి స్వామి, రాజు, సీనియర్ నాయకులు రైతులు పాల్గొన్నారు

# గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో వైభవంగా గణేష్ నిమజ్జనం వేడుక



**వేములవాడ ఆగష్టు 30 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో శనివారం వినాయక చవితి సందర్భంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విద్యార్థులు ఆటపాటలతో వేడుకకు ప్రత్యేక శోభ తీసుకురావడంతో, కోలాహలం, నృత్యాలు మరియు పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్‌లో విద్యార్థులచే వినాయకుడిపై డ్రాయింగ్, ఎస్సే రైటింగ్‌లు నిర్వహించబడ్డాయి.కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, విద్యార్థులలో మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించే మనస్తత్వాన్ని పెంపొందించే గొప్ప అవకాశంగా నిలిచిందన్నారు..ఈ వేడుకల్లో స్కూల్ ప్రిన్సిపాల్ హరికిషన్, శివ సాయి చరణ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి



**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్..**

**హనుమకొండ ఆగస్టు30(మనవార్త ప్రతినిధి)**:పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.పదవీ విరమణ పొందిన వారిలో,ఎస్.ఐలు యాకుబ్ మొహినూద్దీన్, మహమ్మద్ అలీ,రాధే శ్యామ్ శర్మ, యాదగిరి,నందమ చారి,ఏ.ఎస్. ఐలు జీలాని,సురేందర్,హెడ్ కానిస్టేబుళ్ళు ముత్తయ్య,యాకుబ్ పాషా,శ్రీనివాస్ వున్నారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని,నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని,మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర,ఆర్.ఐలు సతీష్,స్పర్జన్ రాజ్,శ్రీనివాస్, శ్రీధర్ చంద్రశేఖర్,ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.పోలీస్ జాగిలాని కి పదవీ విరమణ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో 12 వసంతాలు సేవలందించిన పోలీస్ జాగిలం బ్రోనో కు పోలీస్ అధికారులు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్ఘ కాలంగా సేవలందించిన బ్రోనో ను ఘనంగా సత్కరించారు.ట్రాకర్ జాగిలంగా గుర్తించబడిన బ్రోనో పోలీస్ శాఖలో చేరిన నాటి నుండి15 కేసులు నిందితులను గుర్తించడంతో పాటు జాతీయ పోలీస్ డ్యూటీ మీట్లలో బ్రోనో పలు పతకాలను సాధించింది.ప్రస్తుతం దీని శిక్షకుడిగా ఏ.హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ వ్యవహారించారు.

# అసైన్డ్హాభూములపై అసెంబ్లీ లోహాబిల్లు ప్రవేశ పెట్టాలి



**-అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది కలకోటి మహేందర్..**

**ములుగు ఆగస్టు30(మనవార్త ప్రతినిధి)**:ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,న్యాయవాది కలకోటి మహేందర్ ములుగు జిల్లా కు వచ్చిన సందర్భంగా ఏవీఎస్ కార్యకర్తలు ప్రజా,కళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.వరంగల్ లో జరిగిన రైతు గర్జన మహాసభ లో రాహుల్ గాంధీ సమక్షంలో జరిగిన సభలో ఆనాటి పీసీసీ ప్రెసిడెంట్ నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిహాతాము అధికారంలోకి వస్తేహాఅసైన్డ్ భూముల మీద ఉన్న ఆంక్షలు ఎత్తివేసి పూర్తి హక్కులు ఇస్తామని అసైన్డ్ రైతులకుహాహామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాల కాలంహాదగ్గరికి వస్తున్న అసైన్డ్ రైతులకు పూర్తి హక్కులు ఇస్తామని ఊరిస్తున్నారు తప్ప ఒక స్పష్టమైన విధానం కానీ, ఆచరణ కానీహాపరిష్కారం కానీహాచూపడం లేదని కలకోటి మహేందర్ పేర్కొన్నారు.అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులుహాఎప్పుడు కల్పిస్తారో అని రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని కలకోటి మహేందర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు అసైన్డ్ భూమి సమితి ఏబిఎస్ ఇట్టి విషయాన్ని నేటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిందని ఆయన స్వయంగా స్పష్టం చేశారు.ఏబిఎస్ 2019 నుండి నిర్విరామంగా అసైన్డ్ రైతులకు అట్టి భూముల మీద శాశ్వత హక్కులు ఇవ్వాలని పోరాటం చేస్తుందని ఆయన స్పష్టంచేశారు.అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు కల్పించే విషయమై ప్రతీపక్షాలు ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తలనీ ఆయన సూచించారు.మంత్రి సీతక్క చోరువ చూపాలనిహాఅసైన్డ్ రైతులకు న్యాయం చేయాలనీ ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.నేటి నుంచి జరుగుతున్నహావర్షకాల సమావేశాల్లో అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూహాహాఅసెంబ్లీ లో బిల్ ప్రవేశ పెట్టాలని కలకోటి మహేందర్ అసైన్డ్ భూమి వ్యవస్తాపక అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్,కుర్ర రవి యాదవ్, బియస్పి జిల్లా నాయకులు కాడపాక రాజశేఖర్ వర్మ ,కళానాయకులు మోతె రమేష్,ల్యాదేళ్ల అశోక్,కుర్రి దినాకర్, కుర్ర రవీ యాదవ్, రాజకుమార్,కొమురయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగన్నపేట లో బర్రెలు కోల్పోయిన పాడి రైతు కుటుంబం విలవిల



**గంభీరావుపేట ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి.** ఎగువ మానేరు వరద తాకిడికి కొట్టుకపోయిన బర్రె.మేతకు కట్టు మీద ఉన్న మరొక బర్రె మృతి.కలెక్టర్ మీరే దిక్కు అంటున్న బాల ఎల్లయ్యరాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన బాల ఎల్లయ్య వయస్సు ( 56) కులము (రాజక ) దంపతులు నిరుపేద కుటుంబానికి చెందిన వారమని, వారికి చేసుకోవడానికి వ్యవసాయ భూమి లేదని, ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్ రూమ్ లో నివసించుకుంటూ జీవనోపాధికై చుట్టాల మార్గంలో అప్పుసప్పుచేసి మూడు పాడి గేదెలను కొనుక్కొని జీవనోపది సాగిద్దామని సిద్దిపేట అంగట్లో కొనుక్కొచ్చుకున్నామన్నారు. అందులో ఒక బర్రె పాలు ఇస్తుందన్నారు, రెండు బర్రెలు ఈనడానికి ఉన్నాయన్నారు. కానీ అకాల ఎగువ మానేరు నీటి ప్రవాహానికి మేతకు కట్టు మీద ఉన్నటువంటి బర్రెలు.. అట్టి ప్రవాహంలో ఒకటి కొట్టుకపోయిందని, మరొకటి నీటి ప్రవాహానికి గడ్డకు తీసుకురాలేనని, అది అక్కడే మరణించిందని, మూడవ బర్రెను మాత్రం గడ్డకు తీసుకు రాగలిగాను అని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి బర్రెలను మార్కెట్లో ఒక్కొక్కటిగా 130000/- ఒక లక్ష ముప్పై వేలు,120000/-లక్ష ఇరవై,85000/- ఎనభై ఐదు వేలు ధరలకు తీసుకువచ్చాను అన్నారు. కానీ ఈ ఎగువ మానేరు వరద ప్రవాహానికి కోల్పోవడం వల్ల అప్పుల పాలు అవుతున్నాను కాబట్టి ప్రభుత్వం నాకు జీవనోపాధికై ఆర్థిక సహాయం అందించి నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యం




**-వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..**

**హసన్ పర్తి ఆగస్టు30(మనవార్త ప్రతినిధి):**మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.భీమారం ఎం టి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించలంటే దృఢమైన సంకల్పం, అంకితభావంతో కష్టపడి పనిచేయాలన్నారు.ఆడపిల్లలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు.మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా ఉండాలంటే స్వయం సమృద్ధి సాధించాలన్నారు.దీనికోసం విద్య, నైపుణ్య శిక్షణ,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పొందడంతో పాటు, సామాజికంగా,ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. అప్పుడు సమాజంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చని తెలియజేసారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,మహిళల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు.మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రతి సంక్షేమ పథకం కూడా మహిళలకు లబ్ధి చేకూరే విధంగా ప్రవేశపెడుతుందన్నారు.మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి.ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలన్నారు.అంతేకాకుండా మహిళలు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మీకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి నేనెప్పుడూ ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు,ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లో లో ఈసీసీ డే ఘనంగా నిర్వహించారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మధుర బస్తి సెక్టార్ రామా టాకీస్ ఫోర్త్ సెంటర్ అంగన్వాడి సెంటర్లో ప్రతినెలా నాలుగవ శనివారం ఈసీసీ డే ను నిర్వహించడం జరుగుతుంది ఈసారి ఈసీసీ డే లో ఇసిసి డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు గర్భిణీలు బాలింతలు చిన్నారులు చిన్నారులచే ఆ నెలలో జరిగిన కార్యక్రమాల గురించి పిల్లలచే చేయించడం జరిగింది చిన్నారులకు పాఠ్యతర కార్యక్రమాలు వారికి మానసిక శారీరక అభివృద్ధికి తోడ్పడే పాట లు ఆటలు కథలు సృజనాత్మకత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అంగన్వాడి టీచర్ ఎల్ కళావతి ఈ సందర్భంగా తల్లిదండ్రులకు చిన్నారులకు పరిశుభ్రత గురించి స్కూల్లో జరిగే కార్యక్రమాల గురించి అంగన్వాడి సెంటర్ లో జరిగే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎన్ లక్ష్మి. కె కోమలత. డి మల్లేశ్వరి. టి అనూష. ధనలక్ష్మి. హుస్సేన్ సాబ్. ఎన్ నాగమణి. సమ్మక్క. కే అన్నపూర్ణ.స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వర్ణగిరి శ్రీ వారికి వసంతోత్సవ సేవ



**-జల నారాయణుడికి నక్షత్ర హారతి...**
**-శోభాయమానంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం..**
**-ఘనంగా స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవ..**
**-దీప కాంతుల నడుమ దర్శనమిచ్చిన వెంకన్న స్వామి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం కావడంతో ఆలయ అర్చకులు అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హావనంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మంగళ వాయిద్యాల నడుమ సుగంధ భరిమితమైన పుష్పమాలలతో సోమాల సేవలను నిర్వహించారు. అనంతరం శ్రీ అష్టలక్ష్మి మండపం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధానా అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే పంచామృతములు పసుపు , సుగంధ , ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్య అర్చనలు పూర్తయిన తర్వాత నవ కలశ పూర్వకె పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు స్వామివారికి కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30 లకు శ్రీవారికి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని వందలాది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. స్వామివారి నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు 5000 మందికిపైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవ , దీప కాంతుల నడుమ ఉయ్యాల సేవను ఆలయ అర్చకులు నిర్వహించారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా సల్మాన్ హుస్సేన్



**గజ్వేల్ ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ గా నూతనంగా నియమించబడిన వర్గల్ మండల్ తునికి ఖల్సా గ్రామానికి చెందిన సల్మాన్ హుస్సేన్ ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నియమించింది. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి జిల్లా కో ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ,నేషనల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వంగా లక్ష్మీకాంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేసారు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటా అని సల్మాన్ సూచించారు.

# మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం



పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజా హిత యాత్ర....పిచ్చి యాత్ర. "కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర".

జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు.. ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుంది. మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి.బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే....ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది?తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా... ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? ... సిగ్గుండాలే మాట్లాడటానికి? అందుకే నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంరతం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది? కాంగ్రెస్ మెప్పుకోసమో, హీరో కావాలనో సంజయ్ గారిని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్దంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నా.

## వీధి కుక్కలను గ్రామం నుండి తరలించండి



**-గ్రామ పంచాయితీ కార్యదర్శి కి కనకమామిడి ప్రజల వినతి.....**

**మొయినాబాద్ ఆగష్టు 30:(మన వార్త ప్రతినిధి)**

మొయినాబాద్ మండలం లోని కనకమామిడి గ్రామంలో ఎక్కడ చూసిన కుక్కలే దర్శనం ఇస్తున్నాయి దింతో ప్రజలు భయభ్రాంతులకు గురైతున్నారు, చిన్న పిల్లలు వీధిలో ఆడుకుంటారు ఏమైనా జరిగితే ఎవరు బాద్యులు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు,ఇప్పటికైనా శునకాలని తరలించాలి అని గ్రామ యువకులు గ్రామ పంచాయతీ అధికారికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కావాలి బాల మల్లేష్, గుర్రాల భాస్కర్, చందూగౌడ్,గూడూరు ప్రవీణ్,గోవింద్ సాయికాంత్ రెడ్డి, ఆలూరి శివ,గూడూరు వివేక్,మహేందర్, గోవింద్ ప్రశాంత్, నర్సింగ్, ఆలూరి ప్రవీణ్, పెద్దోగోళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు...



**చిన్న శంకరంపేట ఆగష్టు 30 (మన వార్తా ప్రతినిధి)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు స్థానిక రాఘవేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు కులమతాలకు అతీతంగా సోదర భావంతో నిర్వహించడం జరుగుతుందని, వినాయకుడి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన స్వామివారిని మొక్కుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో నవదీప్ రెడ్డి, లక్ష్మణ్, శివ, జగన్, గంగాధర్, అజయ్, అంజన్ కుమార్, ముని, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు...



**-శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గణపయ్య పూజలు...**
**-విద్యార్థినీ విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం రోజు విద్యార్థులు గణపతి ఆకారంలో కూర్చొని భారతదేశ ఐక్యతను చాటినట్లు ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం వినాయక ఆకృతిలో ఆకారంలో కూర్చోబెట్టి ఐక్యతను చాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం , రాజ్ కుమార్ , రజనీకాంత్ , ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి...



**-రైతుల కష్టాలను తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫైర్..**

**ఇల్లంతకుంట, ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల,దాచారం,బోటి మీది పల్లె గ్రామాలలో అనారోగ్య సమస్యలతో మృతి చెందిన కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ,"కాంగ్రెస్ ప్రభుత్వం తీరు'దొంగే దొంగ'అన్నట్లుంది.కుండపోత వానలో తడుస్తూ రైతులు ఆధార్ కార్డులు,పాస్‌బుక్కులు,చెప్పులు పట్టుకొని గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి యూరియా కోసం వేడుకోవడం చాలా బాధాకరం.దేశానికి అన్నం పెట్టే రైతన్న యూరియా అడిగితే పోలీసుల చేతిలో లాఠీలు తింటున్నారు.ఇది కాంగ్రెస్ చేతగాని తనానికి నిదర్శనం"అని విమర్శించారు.రసమయి మరింతగా మండిపడి,"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు లేకపోవడం వల్లే రైతులు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వస్తోంది.తులం బంగారం ఇస్తానన్న రేవంత్,చివరికి యూరియానే బంగారంగా మార్చేశాడు.బూటకపు వాగ్దానాలు చేయడం సులభం కానీ పరిపాలన నడపడం అంత సులభం కాదు.బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఎప్పుడూ యూరియా కొరత రాలేదు,రోడ్డెక్కాల్సిన పరిస్థితి రాలేదు.ఈ దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే"అని తీవ్రస్థాయిలో దాడి చేశారు.అలాగే ఆయన,సాగునీళ్లు,పంట కొనుగోళ్లు,బోనస్,రైతుభరోసా,రుణమాఫీ వంటి అన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని,చివరకు యూరియా సరఫరా చేయడంలో కూడా విఫలమై రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు.మరోవైపు భారీ వర్షాలు కురిసి కొన్ని పట్టణాలు అతలాకుతలమైతే వాటిని పట్టించుకునే నాధుడే కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి పూజలు



**శ్రీరంగాపురం ఆగష్టు 30 : (మనవార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వినాయక నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుండడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు పాల్గొని ఆ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు చిట్టిరాజుల సురేష్,మదనకారి మారుతి నందన్,కాళ్ల రాఘవేంద్ర,శివ,గంగాధర్,శివ నందన్,సాయి నందన్,దర్శన్ మరియు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం..



**జమ్మికుంట, ఆగస్టు 30( మన వార్త ప్రతినిధి):**
బీహార్ లో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆద్వర్యంలో గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రతిపక్ష నేతగా ఉండి, బీహార్ లో దొంగ ఓట్లు అంటూ ఓ దొంగ యాత్ర చేపడుతున్నారని, ఆ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఒక సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి స్వర్గీయ హీరాబెన్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలు దేశ మాతృమూర్తులందరిని భాదించాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాహుల్ గాంధీ ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశంలోని మహిళలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదకొండు సంవత్సరాల మోడీ సుపరిపాలన చూస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక మోడీ ప్రభుత్వం పై చిన్న తప్పును చూపలేని అయోమయంలో రాహుల్ గాంధీ దేశంపై, మోడీ తల్లి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. రాజకీయం చేయడం చేతకాకపోతే వారసత్వ రాజకీయాల నుంచి తప్పుకొని యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాజేష్ ఠాకూర్, కైలాసకొటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, గిరవేన విజేందర్, పత్తి జనార్ధన్ రెడ్డి, బూరుగుపల్లి రాము, ఆకుల పోచయ్య, శ్రీవర్తి అఖిల్, కొమ్ము అశోక్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, గట్టు రాకేశ్, ఆవాంచ వెంకటేష్, మ్యాదరి శంకర్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సభ్యత్వ నమోదు రసీదు అందజేత...



**జమ్మికుంట, ఆగస్టు 30( మన వార్త ప్రతినిధి):**
మున్నూరుకాపు సభ్యత్వ నమోదు రసీదును మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య అందజేశారు. మున్నూరు కాపులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య అన్నారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో నియోజకవర్గ మున్నూరు కాపు ప్రతినిధుల తో సమావేశము మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సభ్యత్వ నమోదు పుస్తకాలను ఆ సంఘ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పిడి సునీల్ అందజేశారు. ఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య మాట్లాడారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులు తమ మండలంలోని అన్ని గ్రామాల మున్నూరు కాపు కుల పెద్దలను సమన్వయం చేసుకుంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, సాయిని రవి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాజేందర్, పొనగంటి రవికుమార్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు అ ప్పాల రమేష్, వీణవంక మండల అధ్యక్షులు పురం శెట్టి చేరాలు, హుజురాబాద్ మండల అధ్యక్షులు ఆకుల సదానందం, రాష్ట్ర నాయకులు కూరగాయల తిరుపతి, పొనగంటి విష్ణు ,కందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్...**

**ములుగు ఆగస్టు 30 మనవార్త** ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్. తెలిపారు. శనివారం జిల్లా లోని వెంకట పూర్ మండలంలోని లక్ష్మి దేవి పేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు. నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయి నిర్మాణ పనులు ప్రారంభించనీ లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే నిర్మాణం ప్రారంభించాలనీ సూచించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామి గా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియ జేయా లన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అడవి రంగ పూర్ ఎర్రకుంట చెరువు మత్తడి క్రింద నున్న రోడ్డు కాజువే భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి తెగి పోయినందున తాత్కాలిక మరమ్మతు లను కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, డి ఈ రవీందర్ రెడ్డి, ఎంపి డి ఓ రాజు, పంచాయితి కార్యదర్శులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...



**నిజాం పేట ఆగష్టు 30(మన వార్తా ప్రతినిధి)**
గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా నిజాంపేట మండలం జెడ్ చెరువుతాండ గ్రామానికి చెందిన రామావత్ శంకర్,కమ్లి,లాలీబాయ్,ల ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇండ్లు పూర్తిగా దెబ్బ తినడంతో ఇంట్లో ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇల్లు కట్టుకుందామని అనుకున్న కట్టుకొని పరిస్థితిలో ఉన్నామని. ఇకనైనా అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూడాలని బాధితులు మొరపెట్టుకున్నారు. అలాగే ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్,సొంత గ్రామం అయిన గ్రామస్తులకు శిధిలా వ్యవస్థలో ఉన్న వారికి టాపర్లను అందించకపోవడం ఏమిటో అని పలువురు చర్చించుకుంటున్నారు.

## పి ఆర్ టి యు ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో భారీ బైక్ ర్యాలీ



**-సిపిఎస్ అంతమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం...**

**-పిఆర్టియు సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి శశిధర్ శర్మ.....**

**గజ్వేల్ ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి** పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పి ఆర్ టి యు రాష్ట్ర శాఖ హైదరాబాద్ ఇందిరాపార్కులో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహా ధర్నా సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలో పిఆర్టియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ శర్మ, మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు కదిలి మహాధర్నానువిజయవంతం చేయాలని ఉద్యమాన్ని ఉధృతం చేస్తేనే సిపిఎస్ పథకం రద్దు అవుతుందని. సిపిఎస్ పథకం రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఉడెం వేమారెడ్డి, సీనియర్ నాయకులు రామ కృష్ణారెడ్డి,గజ్వేల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంటేరు సత్యనారాయణ రెడ్డి తీగుళ్ల లింగం మర్కుక్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు తుమ్మ కుమార్ రాయపోల్ అధ్యక్షులు దుంబాల ఇంద్రసేనారెడ్డి, మహమ్మద్ బషీర్ అల్లూరి శివశంకర్ కొన్నే నరసింహులు, కనకరాములు మధుసూదన్ రెడ్డి, షాబుద్దీన్ శ్రీనివాస రావు, గుర్రం నాగరాజు, రాష్ట్ర నాయకులు, యు గణేష్ మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ గజ్వేల్ నుండి ప్రజ్ఞాపూర్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు

## ఏబీ న్యూలైఫ్ హాస్పిటల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ...

**- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 2000 మందికి అన్నదానం...**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న తీన్మార్ మల్లన్న, తోటకూర అజయ్...**



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 30, మనవార్త.** ఉప్పల్ డిపో వద్ద గల ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుమారు 2000 అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్,సీఐ మక్బూల్ జానీ, బండి యాదగిరి గౌడ్, బండి శ్రీరాములు, దర్గా దయాకర్ రెడ్డి, బొడిగె స్వాతి కృష్ణ గౌడ్, కోత సాయి తేజ్ గౌడ్, పైళ్ల సుధీప్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్ మ్యానేజింగ్ డైరెక్టర్ డా. కె. అనిల్ కుమార్, చైర్మన్ డా. బాలకృష్ణ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, సమాజ సేవలో భాగంగా ఏబి న్యూ లైఫ్ హాస్పిటల్ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వినాయక నవరాత్రి ఉత్సవాలు భాగంగా సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్, శరత్ గౌడ్, దినేష్, మాచగిరి గౌడ్, శేషు, శ్రీనివాస్, శ్రీధర్, ప్రవీణ్, శ్రీహరి, భరత్, హేష్, శ్రీకాంత్ రెడ్డి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారిపై ముఖ్యమంత్రి సీ ఎస్ కు ఫిర్యాదు...

**- రిజిస్టర్ పోస్టు ద్వారా సీ ఎం, సీ ఎస్ కుఫిర్యాదు చేసిన ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్....**

**జమ్మికుంట/ హుజూరాబాద్, ఆగస్టు 30( మన వార్త ప్రతినిధి)** హుజురాబాద్ పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారిపై హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కి మరియు డిటి అండ్ సిపి డైరెక్టర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ సదరు అధికారిపై చర్యలు తీసుకోవడం లేదని ఇట్టి విషయమై న్యాయపోరాటం చేస్తానని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు. కాగా శనివారం టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని పోస్టు ద్వారా ముఖ్యమంత్రి , సీ ఎస్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారులు జేబులు నింపుకుంటున్నారని పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ విచారణ జరపకుండా చర్యలు తీసుకోకుండా అధికారులు చోద్యం చూస్తారని ఆవేదన వ్యక్తం చేశారు పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మరియు సెట్ బ్యాక్ తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఒకవేళ అనుమతులు తీసుకుంటే తూతూ మంత్రంగా కొంత స్థలానికి అనుమతులు పొంది తన ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఇట్టి నిర్మాణాలపై బాధ్యతాయుతంగా నిరంతరం పర్యవేక్షించి చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని పేదోళ్లకు ఒకరకంగా బడా బాబులకు అండగా ఉంటున్నారని మండిపడ్డారు తక్షణమే సదరు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు ఈ విషయమై స్పందించి విచారణ జరిపి సదరు టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తానని టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకునేంతవరకు వదిలే ప్రసక్తి లేదని తెలిపారు.

## నిజాంపేట ఓటర్ జాబితా విడుదల



**నిజాం పేట ఆగష్టు 30(మన వార్తా ప్రతినిధి)**
నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం ఓటర్ జాబితా ను విడుదల చేసినట్లు కార్యదర్శి నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేటకు సంబంధించి ఓటర్ జాబితా లిస్టులో తమ వార్డ్ పేరు సరైనదా లేదా తప్పులు చూసుకోవాలని తప్పులు ఉన్నట్లయితే కార్యదర్శి కి తెలుపాలన్నారు. తప్పులు దొర్లినట్టయితే తిరిగి సరి చేసుకోవచ్చున్నారు. కారోబార్ కొండల్ రెడ్డి, ఉన్నారు.

## పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజం...



**-అబ్దుల్ ఘని వనపర్తి జిల్లా విద్యాధికారి....**


**పెబ్బేరు.ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సురేష్ గుప్తనువనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని సురేష్ గుప్తావిధులు అంకితభావంతో నిర్వహించారని, ఉపాధ్యాయులందరూ సురేష్ గుప్తానుఆదర్శంగా తీసుకొవలి. అతడి పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల విద్యాధికారి ఎస్ జయరాములు వనపర్తి మండల విద్యాధికారి మద్దిలేటి. గుమ్మడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు. పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య .పిఆర్టియుటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్.రాష్ట్ర కార్యదర్శి దయానంద్. పెబ్బేరు మండల అధ్యక్షులు చిన్న రాములు గారు. పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు రవికుమార్. ఉపాధ్యాయులు పాషా. శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

# జన నాయకుడుని ఎలా అర్థం చేసుకోవాలి



రాజకీయ రంగప్రవేశానికి ముందు తన చివరి సినిమాగా విజయ్ ప్రకటించిన జన నాయకుడు వచ్చే ఏడాది జనవరి 9 విడుదలవుతున్న సంగతి తెలిసిందే. అదే రోజు ప్రభాస్ ది రాజా సాబ్ వస్తుందని నిన్న నిర్మాత టిజి విశ్వప్రసాద్ ప్రకటించడంతో తమిళనాడు, కేరళ, కర్ణాటక బయ్యర్లు టెన్షన్ పడుతున్నారు. ఎందుకంటే వాళ్ళు ఒకే రోజు ఈ క్లాష్ కోరుకోవడం లేదు. జన నాయకుడుని తక్కువంచనా వేస్తున్నారా అంటూ విజయ్ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా ప్రభాస్ అభిమానులను రెచ్చగొట్టడం కనిపిస్తోంది. రిలీజ్ డేట్ దగ్గరయ్యే కొద్దీ ఇవి మరింత వింత రూపాల్లోకి మారతాయని వేరే చెప్పనక్కర్లేదు. ఇక్కడ సమస్య ఏంటంటే ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్కరు స్ట్రాంగ్ గా ఉండటం. విజయ్ కోసం తమిళనాడు ఎగ్జిబిటర్లు సంపూర్ణ మద్దతుతో ఎక్కువ థియేటర్లు వచ్చేలా చూస్తారు. అయితే పొలిటికల్ గా అధికార పార్టీతో వైరం పెట్టుకున్న విజయ్ కు ముఖ్యమంత్రి స్టాలిన్, డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్ తో టర్మ్స్ సరిగా లేవు. తమిళనాడులో ఏ సినిమాకైనా డిస్ట్రిబ్యూషన్ పరంగా ఆధిపత్యం చెలాయిస్తున్న రెడ్ జయంట్ కంపెనీ వీళ్లదే. దీని మద్దతు లేకుండా ఎక్కువ స్క్రీన్లు రాబట్టుకోవడం కష్టం. అందుకే ఇది రాజా సాబ్ కు మేలు చేకూర్చే పరిణామం అవుతుందని విశ్లేషకుల అంచనా. సరే ఇదంతా ఎంత చేసినా విజయ్ ఫాలోయింగ్ ముందు అవి నిలవడం కష్టమే కానీ జన నాయకుడుకి ఇప్పుడు హైప్ లేనట్టు కనిపించినా రిలీజ్ టైంకి లెక్కలు మారిపోతాయి. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేకేననే ప్రచారం ఎప్పటి నుంచో జరుగుతోంది.

# సుమ కొడుక్కి సరైన కాంబో దొరికింది



యాంకర్ సుమ, నటుడు రాజీవ్ కనకాల సంతానం రోషన్ కనకాల డెబ్యూ మూవీ బబుల్ గమ్ డిజాస్టర్ కావడంతో కుర్రాడు బాగానే గ్యాప్ తీసుకున్నాడు. త్వరలో మోగ్లీగా రాబోతున్నాడు. రామ్ చరణ్ తో టీజర్ లాంచ్ చేయించి జనాల దృష్టిలో పడేలా చేశారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణం కావడంతో బడ్జెట్ భారీగా పెట్టిన వైనం కనిపించింది. రెండు నిమిషాల వీడియోలో కథేంటో చెప్పేశారు. అడవిలో ఉండే కుర్రాడు డబ్బున్న అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆమె మీద ఒక పోలీస్ ఆఫీసర్ కన్ను పడుతుంది. దీంతో ఆ అబ్బాయి మీద దాడులు మొదలవుతాయి. అయితే మోగ్లీ అంత ఆషామాషీగా లొంగే రకం కాదు. మోగ్లీ అసలు ఆకర్షణ దర్శకుడు సందీప్ రాజ్. కలర్ ఫోటో లాంటి జాతీయ అవార్డు సాధించిన సినిమా ఇచ్చాక చాలా విరామం తీసుకున్నాడు. మధ్యలో కథలు ఇవ్వడం, నటించడం చేశాడు కానీ డైరెక్షన్ కు మాత్రం ఎక్కువ టైం పట్టింది అయితే మోగ్లీ చాలా స్పెషల్ గా ఉంటాడని, బెస్ట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తానని హామీ ఇస్తున్నాడు. విజువల్స్ గట్రా చూస్తుంటే కంటెంట్ ఫ్రెష్ గా అనిపిస్తోంది. లైన్ పరంగా మరీ కొత్తదనం అనిపించకపోయినా నగరానికి నట్టడివికి ఎలా ముడిపెట్టారనే పాయింట్ మాస్ ఆడియన్స్ ని టార్గెట్ చేసుకోవచ్చు. పరాక్రమం దర్శకుడు బండి సరోజ్ ఇందులో విలన్ గా నటించడం విశేషం. రోషన్‌కు మోగ్లీ హిట్టు కావడం చాలా అవసరం. ఎందుకంటే దీంతో ప్రూవ్ చేసుకుంటే కెరీర్ కు బలమైన నాంది పడుతుంది. సుమ, రాజీవ్ కనకాల ఎంత సెలబ్రిటీలు అయినా వాళ్లకు థియేటర్ ఆడియన్స్ వచ్చేంత ఫ్యాన్ ఫాలోయింగ్ లేదు.

# జ్వరేవ్, గాఫ్ ముందుకు



ప్రతిష్ఠాత్మకమైన యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వరేవ్ (జర్మనీ), 8వ సీడ్ అలెక్స్ డి మినార్ (ఆస్ట్రేలియా) రెండో రౌండ్‌లో విజయం సాధించారు. మహిళల సింగిల్స్‌లో అమెరికాకు చెందిన మూడో సీడ్ కొకా గాప్, 8వ అమందా అనిసిమోవాలు మూడో రౌండ్‌లో ప్రవేశించారు. ఆస్ట్రేలియా క్రీడాకారిణి డారియా కసట్కినా, జాక్వెలిన్ క్రిస్టియన్ (రుమేనియా)లు కూడా రెండో రౌండ్‌లో జయకేతనం ఎగుర వేశారు. అగ్రశ్రేణి క్రీడాకారిణి కొకొ గాఫ్ రెండో రౌండ్‌లో క్రొయేషియాకు చెందిన డొనా వెకిక్‌ను ఓడించింది. ఆసక్తికరంగా సాగిన పోరులో గాఫ్ 76, 62తో వెకిక్‌ను ఓడించింది. తొలి సెట్‌లో పోరు నువ్వానేనా అన్నట్టు సాగింది. ఇటు గాఫ్ అటు వెకిక్ ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. దీంతో పోరు టైబ్రేకర్ వరకు వెళ్లక తప్పలేదు. అయితే ఇందులో చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన గాఫ్ సెట్‌ను దక్కించుకుంది.

# నాగార్జున ఫ్యాన్స్ గ్రహించాల్సింది ఇదే



కింగ్ నాగార్జున 66 పడిలో అడుగు పెట్టారు. ఇంత వయసు వచ్చినా ఇప్పటికీ చార్మ్, చలాకీదనంతో హుషారుగా ఉండే అక్కినేని హీరో గత కొంత కాలంగా ట్రాక్ మార్చి ప్రత్యేక పాత్రల మీద దృష్టి పెట్టడం చూశాం. కూలీలో విలన్ గా కనిపించారు. కుబేరలో మోసాలు చేయడానికి సిద్ధపడే ఆఫీసర్ గా మెప్పించారు. బ్రహ్మాస్త్రలో కీలక మలుపుకు కారణమయ్యే క్యారెక్టర్ లో జీవించారు. అయితే ఈ మూడు సినిమాల్లో నాగ్ పాత్ర చనిపోవడం తెలిసిందే. ఇదే అభిమానుల్లో కొంత అసంతృప్తికి దారి తీస్తోంది. సోగ్గాడే చిన్ని నాయనా, బంగార్రాజు లాంటి కమర్షియల్ ఎంటర్ టైనర్లు తీయాలని కోరుతున్నారు. ఇక్కడ ఫ్యాన్స్ గమనించాల్సిన విషయాలు కొన్నున్నాయి. మొదటిది ఏఎన్ఆర్ లెగసీని నాలుగు దశాబ్దాలు విజయవంతంగా మోసిన నాగార్జున ఇప్పుడా బాధ్యతను నాగచైతన్య, అఖిల్ పంచుకోవాలని చూస్తున్నారు. నటన పరంగా తాను కొత్తగా ప్రూవ్ చేయాల్సింది ఏమి లేదు కాబట్టి డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలు చేయడం ద్వారా కొత్త జనరేషన్ ప్రేక్షకులకు ఇంకాస్త దగ్గరవొచ్చనే ఆలోచన ఆయనది. అమితాబ్ బచ్చన్ లాగా ఆరు పదుల వయసులో చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రాధాన్యం ఉందనిపిస్తే చాలు నటించేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. సరిగా వాడటం వాడుకోకపోవడం దర్శకుల చేతుల్లో ఉంటుంది. నాగ్ సమకాలీకులు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ ఇప్పటికీ సోలోగా మాస్ సినిమాలు చేస్తున్నారు నిజమే. కానీ నాగార్జునకు ప్రయోగాలు చేయడం కొత్త కాదు. శివ తర్వాత ఏడెనిమిది ఫ్లాపులు వచ్చాయి. అవన్నీ టాలీవుడ్ కు పరిచయం లేని డైరెక్టర్లతో చేసిన ఎక్స్ పరిమెంట్లే. అన్నమయ్యలో భక్తుడిగా నటించడం వెనుక ఇమేజ్ పణంగా పెట్టిన పెద్ద సాహసం ఉంది.

# జయకృష్ణ కోసం మహేష్ బాబు ఫార్ములా



ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో ఎంట్రీకి రంగం సిద్ధమవుతోంది. స్వర్గీయ రమేష్ బాబు కొడుకు జయకృష్ణ తెరంగేట్రం కోసం గ్రౌండ్ రెడీ చేశారు. ఆరెక్స్ 100, మంగళవారం ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహించనున్న ఈ సినిమా ద్వారా రవీనాటాండన్ కూతురు రషా తదాని టాలీవుడ్ కు పరిచయం కానుంది. ఇంకా ప్రాజెక్టుని అధికారికంగా ప్రకటించకపోయినా తెరవెనుక లాంఛనాలన్నీ ఒక కొలిక్కి వచ్చాయట. శ్రీనివాస మంగాపురం టైటిల్ ని దాదాపు లాక్ చేసినట్టు చెబుతున్నాడు. ఇదిలా ఉండగా కీలకమైన పాత్ర కోసం కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఓకే చెప్పారనే వార్త అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. కొంచెం లోతుగా వెళ్తే మరిన్ని వివరాలు తెలుస్తున్నాయి. జయకృష్ణ లాంచింగ్ వ్యవహారాలు చూస్తున్న మహేష్, నమ్రతలు అతని కోసం మరీ సాఫ్ట్ లవ్ స్టోరీ కాకుండా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సబ్జెక్టుకే ఓకే చెప్పారట. అంటే మహేష్ బాబు సోలో హీరోగా డెబ్యూ చేసిన రాజకుమారుడు తరహాలో ఒక కంప్లీట్ ప్యాకేజీతో అన్ని ఉండేలా చూసుకున్నారని వినికిడి. బడ్జెట్ విషయంలో రాజీ ఉండదట. మోహన్ బాబు పాజిటివ్ గా స్పందించడానికి కారణముంది. గతంలో కృష్ణ, మహేష్ బాబుతో కలిసి ఆయన కొడుకు దిద్దిన కాపురం లాంటి సూపర్ హిట్స్ లో నటించారు. రమేష్ బాబుతో తెరను పంచుకున్న అనుభవముంది. ఇప్పుడు జయకృష్ణ అంటే మూడో జనరేషన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అరుదైన జ్ఞాపకం మిగులుతుంది. కొంచెం నెగటివ్ షేడ్ ఉంటుందని వినికిడి. క్లైమాక్స్ మాత్రం అజయ్ భూపతి స్టైల్ లో ఎవరూ ఊహించని ట్విస్టులతో ఉంటుందని, మహేష్ ఇంప్రెస్ కావడానికి కారణం అదే అంటున్నారు.

# హాట్‌కేకుల్లా అమ్ముడైన

## భారత్ వర్సెస్ ఆసీస్ వన్డే సిరీస్ టిక్కెట్లు..!




అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న భారత్–ఆస్ట్రేలియా వన్డే సిరీస్ టిక్కెట్లు ఇప్పటికే అమ్ముడుపోయాయి. కోహ్లీ, రోహిత్ శర్మల తిరిగి రాకతో డిమాండ్ పెరిగింది. సిడ్నీ, కాన్బెర్రా మ్యాచ్‌లకు పబ్లిక్ టిక్కెట్లు కూడా ముందుగానే బుక్ అయ్యాయి. పెర్త్, అడిలైడ్, సిడ్నీలో వన్డే మ్యాచ్‌లు జరుగుతాయి. అక్టోబర్ 19 నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఆరంభం కానుంది. ఈ సిరీస్‌కు ఇంకా 50 రోజులపైనే సమయం ఉన్నా.. అప్పుడే ఈ సిరీస్‌కు సంబంధించి భారతీయ జోన్ టిక్కెట్లు అమ్ముడైనట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. సిడ్నీ, కాన్‌బెర్రా మ్యాచ్‌లకు పబ్లిక్ టిక్కెట్లు కూడా ముందుగానే బుక్ చేసుకున్నాయని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. అక్టోబర్ 19న పెర్త్‌లో జరిగే తొలి వన్డేతో ప్రారంభమయ్యే ఈ పర్యటనలో భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. “ఎనిమిది వేదికలలోని భారతీయ అభిమానుల జోన్లకు టిక్కెట్లు అమ్ముడుపోవడం పట్ల మేం చాలా సంతోషంగా ఉన్నాం” అని క్రికెట్ ఆస్ట్రేలియా ఈవెంట్స్ అండ్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ జోయెల్ మోరిసన్ ఒక ప్రకటనలో తెలిపారు. “ఈ సిరీస్ చుట్టూ పెరుగుతున్న ఊపును, ఆట పట్ల అభిమానులు ప్రదర్శించే బలమైన అభిరుచిని చూడటానికి మేము ఉత్సాహంగా ఉన్నాము. రెండు పెద్ద క్రికెట్ దేశాల మధ్య మైదానంలో ప్రపంచ స్థాయి పోటీ, స్టాండ్స్‌లో ఉత్సాహభరితమైన వాతావరణం కోసం మేం ఎదురు చూస్తున్నాం” అని ఆయన అన్నారు. అయితే ఈ వన్డే సిరీస్ అంత డిమాండ్ ఉండేందుకు కారణం.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చాలా కాలం తర్వాత తిరిగి మైదానంలోకి దిగడమే అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కోహ్లీ, రోహిత్ కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఈ జంట మళ్లీ మైదానంలో అడుగుపెట్టలేదు. తిరిగి ఆసీస్‌తో సిరీస్‌తో క్రీజ్‌లోకి దిగనున్నారు. అందుకే అభిమానులు వీరి ఆట చూసేందుకు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# విద్యుత్ అధికారుల సేవలు అభినందనీయం...



**నిజాం పేట ఆగష్టు30(మన వార్త ప్రతినిధి)** భారీ వర్షాల కారణంగా రామాయంపేట నుంచి నిజాంపేట వెళ్లే మార్గంలో కోనాపూర్ బ్రిడ్జి వద్ద 33 కేవీ విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో ఆరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విద్యుత్ అధికారులు నీటి ప్రవాహాన్ని లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి విద్యుత్‌ను పునరుద్ధరించారు.ఈ ధైర్యసాహసాలను ప్రదర్శించిన ఏఎల్ఎంలు దేవుని రాజేష్, శశాంక్‌లను ఏడీఈ,ఏఈ గణేష్ అభినందించారు. వారి కృషితో గ్రామాలకు కరెంట్ ను పునరుద్ధరించడం జరిగింది.

# చల్మెడ,నిజాంపేటకు రాకపోకలు ప్రారంభం...



**నిజాం పేట ఆగష్టు30 (మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రం నుండి చల్మెడ కి వెళ్ళే లో లెవెల్ వంతెన ను తాత్కాలికంగా ద్విచక్ర వాహనలు మనుషుల రాకపోకలకు అనుగుణంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (చల్మెడ గ్రామ ప్రత్యేకాధికారి)రాజిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ ఏఈ శరత్ పవన్ సమక్షంలో మరమత్తులు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి ఎంపీవో వెంకటనరసింహ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, చల్మెడ గ్రామ మాజీ ఉప సర్పంచ్ తుమ్మల రమేష్ చల్మెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మెన మల్లేశం మాజీ ఎం పి టి సి నంద్యాల బాలరెడ్డి మాజీ ఆలయ కమిటీ చైర్మెన్ ఆకుల మహేష్ , బొమ్మన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ శ్రేణుల ముందస్తు అరెస్ట్




**మల్యాల, ఆగష్టు 30(మన వార్త ప్రతినిధి)** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. బీహార్ లో జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను బిజెపి నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనానికి పిలుపునిచ్చారు.

# విద్యార్థులు శ్రమదానం లో ముందుండాలి..



**– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బీ.రమేష్...**

**జమ్మికుంట, ఆగస్టు 30( మన వార్త ప్రతినిధి):** విద్యార్థులు శ్రమదానం లో ముందుండాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం ) ఆధ్వర్యంలో విద్యార్థులు, వలంటీర్లు, అధ్యాపకులు శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలను చెత్త, చెదారం తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రమదానం వంటి కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. వ్యక్తిత్వ వికాసం, వాక్చాతుర్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ డా. గణేష్ అకడమిక్ కో–ఆర్డినేటర్ కే రాజేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు శ్యామల. మాధవి, ఉమాకిరణ్, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్,సుమ్మ, రవి ప్రకాష్,శ్రీనివాస్ రెడ్డి, శివకృష్ణ, సాయి, ప్రశాంత్, విద్యార్థులు వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు ఎస్పీ శ్రీనివాసరావు...



**చిన్న శంకరంపేట ఆగష్టు 30 (మన వార్త ప్రతినిధి)** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వెంకట నరసింహారావు ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా శనివారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ దంపతులను శాలువా పూలమాలతో సన్మానం చేసి వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి రీమార్కు లేకుండా సర్వీసులు పూర్తి చేయడం అభినందనీయమని ఆయన అన్నారు, వెంకట నరసింహారావు పోలీస్ వ్యవస్థకు అందించిన సేవలు మరువలేనివని అన్నారు, ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా అభ్యంతరాలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ సంధ్య...



**మొయినాబాద్ ఆగస్టు 30: ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూలు ప్రకారం అని మండలంలోని ఉన్న గ్రామాలలో ఓటర్ల జాబితా అభ్యంతరాల నిర్ణయం పై ఈరోజు వివిధ ప్రధాన రాజకీయ పార్టీలతో అఖిల పక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో సంధ్య.ఈ సమావేశంలో మండల తహశీల్దార్ గౌతమ్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వర రెడ్డి , సూపరిండెంట్ రెహమాన్ ,అలాగే స్థానిక కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, వివిధ పార్టీ అధ్యక్షులతో,సీనియర్ నాయకులు తో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది .

# విఘ్నాలు తొలగించే వినాయకుడి చల్లని చూపు అందరికీ ఉండాలని వేడుకున్న ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ఆగస్టు30(మనవార్త ప్రతినిధి):** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగరంలోని 58 వ డివిజన్ స్నేహ నగర్,59 వ డివిజన్ ఇందిరా నగర్,63 వ డివిజన్ రహమత్ నగర్,సోమిడి లలో గల వినాయక మండపాలలో గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆరాధనతో ప్రతి ఇంట సంతోషం, ఐశ్వర్యం,అభివృద్ధి నిండాలని కోరుకుంటున్నాను.ఈ పండుగ మనలో భక్తి,శక్తి మాత్రమే కాక ఐకమత్యం,స్నేహభావాన్ని పెంపొందిస్తుంది.పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ఆనందదాయకం.యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలి. గణనాథుడి ఆశీస్సులతో వరంగల్ పశ్చిమ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలందరికీ పూజ ఫలితం కలగాలని ఆయన కోరుకున్నారు.ఈ పూజ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# వెల్జిపూర్‌లో ప్రధానోపాధ్యాయుని పదవి విరమణ కార్యక్రమం..



**ఇల్లంతకుంట ఆగస్టు 30 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బోనాల లక్ష్మీనారాయణ వారి పదవి విరమణ కార్యక్రమం శనివారం జరిగింది.కార్యక్రమాన్ని పాఠశాల ఇంచార్జ్ కాట్నపల్లి స్వామి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.స్వామి రెడ్డి మాట్లాడుతూ,ఉద్యోగ జీవితం లో పదవి విరమణ ఒక సాధారణ దశ అయినప్పటికీ,36 సంవత్సరాల సేవా కాలంలో ఎస్‌జీటిఎ నుండి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన లక్ష్మీనారాయణ,సమయపాలన మరియు వృత్తి నిబద్ధతతో తన కర్తవ్యం నిర్వహించారని గుర్తుచేశారు.సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ,లక్ష్మీనారాయణ సుమారు వందలాది మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తయారుచేసినట్టు, ఉపాధ్యాయులతో,విధ్యర్థులతోస్నేహభావం తో పనిచేసి మానవత్వ విలువలు కూడా నేర్పారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ,పత్తం లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు కుమారస్వామి,అరుణ, అనురాధ,రాజిరెడ్డి,విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులు సజ్జన్ కుమార్,సందీప్,సంధ్య,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.,లక్ష్మీనారాయణ పాఠశాలకు 25,000 విలువైన కంప్యూటర్ను అందజేశారు

# గ్రామాల స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత...



**డిఎల్పిఓ సురేష్ బాబు చిన్న శంకరంపేట ఆగష్టు 30(మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో డిఎల్పిఓ సురేష్ బాబు పలు రికార్డులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఆయన అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు, ప్రజలకు మంచినీటి సరఫరాలో అంతరాయం కలగకూడదన్నారు, వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో దోమల వల్ల వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామాల సచ్చిత పై సమీక్షించి గ్రామపంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించారు.

# వినాయక యూత్ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్యం...



**–పిల్లలకు సన్మానం మెమొంటోళ్లు అందజేత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సంజీవవ నగర్ ఏరియాలో గల వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిన్న పిల్లలు సిరి నందన ,అఖిల ప్రియ,కృతిక ,కీర్తన ,హర్ష నందిని ,సంక్షిప్త , అభిన్య ,చిరస్వీ , అక్షిత , షణ్ముఖ ప్రియా ,ఉదయశ్రీ ,లేఖ్య శ్రీ,వర్షిని ద్రువిత,భరతనాట్యం కూచిపూడి కథకళి వంటి ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ప్రదర్శన అనంతరం యూత్ సభ్యులు నృత్యాలు చేసిన పిల్లలను శాలువాలతో సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచిన్ , హరిబాబు ,ఉదయ్,ఎన్. విజయ్, విగ్రహ దాత పెంట గోపినాథ్ ,ఉపేందర్ ,యాదగిరి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# భీమేశ్వరాలయంలో కాంట్రాక్టర్ ను తొలగించాలని బిజెపి నేతల డిమాండ్...



**వేములవాడ ఆగష్టు 30 ( మన వార్త ప్రతినిధి)** భీమేశ్వర దేవాలయం అభివృద్ధి పనులు అన్యమతస్తుల చేత జరుగుతున్నాయంటూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు దేవస్థానం ఈవో రమాదేవి కు లిఖితపూర్వక వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ.భీమేశ్వరాలయంలో చెప్పులు వేసుకుని అన్యమతస్తులు పనులు చేయడం హిందూ భావాలను దెబ్బతీసింది.వెంటనే సదరు కాంట్రాక్టర్‌ను తొలగించి, మరొక కాంట్రాక్టర్ ద్వారా పనులు కొనసాగించాలి” అని డిమాండ్ చేశారు. అలాగే, రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాల సమయంలో దర్శనాలు నిలిపివేయకుండా చూడాలని ఈవో కు సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, బిజెపి నాయకులు, పట్టణ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉంటాం అభాగ్యులకు ఆపన్న హస్త అందిస్తాం

**–మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్...**

**వరంగల్ ఆగస్టు30(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 29 వ డివిజన్ వరంగల్ రామన్నపేట లోని రఘునాథ్ కాలనీకి చెందిన సూరి హైమావతి దంపతుల ఇల్లు శుక్రవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోగా. శనివారం రోజున



స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఘటన స్థలాన్ని బాధితులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సూరి హైమావతి దంపతుల ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ దురఘటన బాధాకరం.సూరి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.రూ.10 వేల తక్షణ సాయాన్ని అందించారు.సూరి పొట్టకూటి కోసం చేసుకునే చిరు వ్యాపార సామాగ్రి,నిత్య అవసర వస్తువులు,ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటి నిర్మాణం కోసం దాచుకున్న నగదు కాలిపోయి ఆ కుటుంబం వీధిన పడిందని వారికి అండగా ఉంటామని అన్నారు.స్థానిక మేయర్ డివిజన్ లో అగ్ని ప్రమాదం జరిగిన స్పందించకపోవడం,స్థానిక ఎమ్మెల్యే బాధితులను కలవకపోవడం వారి బాధ్యతరాహిత్యం అని విమర్శించారు.ప్రభుత్వం,కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు రూ 2 లక్షల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ తో మాట్లాడారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు.సూరి కుటుంబానికి అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్,నాయకులు షఫీ, రాము,శేఖర్, జగన్,రమేష్, క్రాంతి, చందు,రాజు,రెహమాన్, జావీద్, సారంగం, సమ్మయ్య, చందర్,నాగమణి, తైసిన్,ప్రసాద్, రాజేష్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు